3. అందముగాను నిందులో ని – న్నారాధించు ప్రియభక్తుల – డెందములే నీ మందిరములు గా = ముందొనరించుచుc – బొందుగ నలు దెస– లందు నుండు [1]నర – బృందంబులు దమ – సందియములు విడి – సద్గతిc బొందుట కిందురాను నీ – వింక నొనర్పుము ॥యెహోవా॥

4. పతితాత్ములైనట్టి నరుల – పాప రోగాదులకు మందు – వెదకువారి గృహమున నుండున్ = హితవుగ క్రీస్తుం – డీ గృహపతియై – ప్రతి పాపున కును – సతతంబును వా –గ్వితతిని బిలుచును – వినయముతోc దన – క్షత రక్త మహౌ – షధ మిడి ప్రోవను ॥యెహోవా॥

5. ధారుణిలో దుర్మార్గుల – పేరైన గుడారంబులలోc – జేరియుండు దాని కంటెను = పేరిమిగల యీ – నీ సద నాంగణ – ద్వారపాలక – త్వము మా కబ్బిన – భూరి భాగ్య పరి – పూర్ణులమై వి– స్తార శాంతి మది – సౌఖ్యమొందుదము ॥యెహోవా॥ – పురుషోత్తము చౌదరి

## 587 మందిరార్పణము

రా –కమాసు (చాయ : ఇదిగో గొల్లలకాపరి) తా –అట

ఆలించు మా ప్రార్థన – మా రక్షకా – యాలించు మా ప్రార్థన = నాలింతు వని నమ్మి – యాసక్తి వేcడెదము – మేలైన దీవెనలు – మెండుగాc గురిపించి॥యాలించు॥

1. ఈ సదన మర్పింతుము – మా ప్రియ జనక – నీ సుతుని దివ్యాఖ్యను = నీ సేవకై మేము – నెనరుచే నొసcగు ని – వాసము గైకొని – వర కరుణచే నిప్పు ॥డాలించు॥

2. ఇందుc గూడెడు భక్తుల – డెందము లనెడు – మందిరంబుల నాత్మచే = పొందుగ నివసించి – పూర్ణుcడ వగు దేవ – యంద మైన సుగుణ – బృందంబుతో నింపి ॥యాలించు॥

3. ఇచ్చట శుభవార్తను – విచ్చల విడిగ – వచ్చి వినెడు పాపులc = జెచ్చెర రక్షించి – యిచ్చి శుద్ధాత్మను – సచ్చరిత్రులc జేసి – సాంద్ర మగు కరుణచే ॥నాలించు॥

[1]సమూహములు. [2]సమూహముచేత. [3]గాయపురక్తమనెడి గొప్ప యౌషదము. [4]ముంగిలి.



4. నభము నేలెడి తండ్రి – యిచ్చోటను – శుభవార్త బోధించెడు = ప్రభు యేసు సేవకులు – సభకు మాదిరు లగుచు – సభ వృద్ధి నొందింప – శక్తి వారల కిచ్చి ॥యాలించు॥

5. చుట్టు నుండెడు నూళ్లలో – శుభ వాక్యంబు – దిట్టముగc బ్రకటింపc గc = పట్టు గల్గెడివారి – బంపి యిచ్చటనుండి – దట్టమగు నీ ప్రేమc – దగినట్లు తెలిపించి ॥యాలించు॥

– పులిపాక జగన్నాథము

# ఆదివారపు బడి

## 588 సంఘపు బడి ప్రాముఖ్యత

రా –హరికాంభోజి తా –ఆది

సఖులారా సంఘంపు బడి – సంభంబునకు నారుమడి = సుఖజీవమిట గన్గొనుడి – చోద్యంపు కథలను వినుడి ॥సఖులారా॥

1. విద్యార్థులకు బోధంబు – వినుడొజ్జలకు మోదంబు = పద్యాలు కీర్తనంబు ల్బడయంగ నిదితరుణంబు ॥సఖులారా॥

2. మేలౌ గుటుంబములకు – మితిలేని సంఘములకు = జాల ప్రదేశంబులకు – సన్మార్గమొదవు నెలవు ॥సఖులారా॥

3. పసిబిడ్డలను రావించి – పరిష్వంగమును గావించి = వెసcబ్రేమతో దీవించి విభుడంపె నిది భావించి ॥సఖులారా॥

4. ఆబాలగోపాలముగ – నా చంద్ర తారకముగ = బైబిలును యుక్తముగc – బఠియింప దగుcచిత్రముగ ॥సఖులారా॥

5. మన జిహ్వలకు మధురంబు – మన యంఘ్రులకు దీపంబు = మన చేతులకు ఖడ్గంబు – ఘనపావన వేదంబు ॥సఖులారా॥

6. శుభవర్తమానంబు విని – సొంపొంద రక్షణ గని = ప్రభు సంఘమున జేరుకొని – పరులన్ రక్షించుడి చని ॥సఖులారా॥

7. ధరణిలో బడులూరూర – స్థాపింపబడి పెంపార = బరమాత్ముని మన సారc – బ్రార్థింతము హితులారా ॥సఖులారా॥

– మల్లెల దావీదు